తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
08 మే 2026
పేజీలు : 8
Follow :

## కనేకల్‌లో మట్టి మాఫియా

# పడగ నీడ



వార్తా లోపలి పేజీలో



## హైడ్రా ను రాష్ట్ర వ్యాప్త విస్తరణకు ప్రభుత్వం సానుకూలం: కమిషనర్ రంగనాథ్

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా ద్వారా మంచి ఫలితాలు వసున్నాయని త్వరలోనే దానిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. గురువారం ఓ ప్రైవేట్ కార్యక్రమం కోసం మిర్యాలగూడకు వచ్చిన అయన ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైడ్రాకు రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని నల్లగొండ జిల్లాలో సైతం ప్రభుత్వ భూముల అక్రమాలపై ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.హైదరాబాద్ నగరం లో లక్షల కోట్ల విలువైన భూములు అక్రమణ కు గురియ్యాయని ఇప్పటి వరకు 2100 భూములను స్వాధీనం చేసుకున్నామని,

మిగతా 4లో

## డివిజన్ అభివృద్ధిపై మంత్రి తుమ్మల, యుగంధర్ ప్రత్యేక దృష్టి

- 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అభివృద్ధి విషయంలో రాజీ లేదని, నాణ్యమైన పనులు చేయాలని అధికారులకు ఆదేశం
- రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- మంత్రి తుమ్మల, యువ నాయకుడు తుమ్మల యుగంధర్‌కు కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ కృతజ్ఞతలు

**ఖమ్మం, మే 07 (జనంసాక్షి) :**
ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్‌లో రూ.108 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ సాధారణ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు డివిజన్ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం కరోనా కంటే

# ప్రమాదకరమైంది



వార్తా లోపలి పేజీలో

## ఏసీబీ వలలో అటవీశాఖ అధికారులు

### రూ. 3.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎఫ్‌డీవో, డీఆర్‌వో

**భద్రాచలం మే 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం అటవీ శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం నిర్వహించిన దాడులలో డివిజనల్ ఫారెస్ట్ అధికారిని సుజాత, చర్ల ఇన్చార్జి డిఆర్ఓ కృష్ణయ్య లు రూ. 3.50 లక్షలు లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. చర్ల మండలం పూసగుప్ప ప్రాంతంలో నూతన రోడ్డు వేస్తున్న సమయంలో అటవీ శాఖకు చెందిన కొన్ని చెట్లను తొలగించాల్సి వచ్చింది. ఈ నిబంధనల ఉల్లంఘనను సాకుగా చూపి, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు భద్రాచలం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుజాత, చర్ల ఇన్చార్జి డీఆర్‌వో కృష్ణయ్య రూ. 10 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో అధికారులు అటవీశాఖ కార్యాలయంకు



చేరుకున్నారు. ఈ సమయంలో రూ.3.5 లక్షల లంచం తీసుకుంటుండగా ఇరువురు అధికారులను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ విలేకర్లతో మాట్లాడుతూ మాకు వచ్చిన సమాచారం ఆధారంగా ఇద్దరు అటవీశాఖ అధికారులను ఈ రోజు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వీరిని ఏసీబీ కోర్టు హైదారబాద్‌లో హాజరుపరుస్తామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఏసీబీ కి సమాచారం అందజేయాలని తెలిపారు.

## "నీళ్ల లీకులకు... ప్రజలు ఇబ్బందులకు!

### పెనుబల్లిలో పడకేసిన మిషన్ భగీరథ - స్పందించని అధికారులపై ప్రజల ఆగ్రహం"

- గ్రామాల్లో దారుణంగా నీటి కోతను విధిస్తున్న మిషన్ భగీరథ అధికారులు
- నెలలో పది రోజులు అంతంత మాత్రమే నీటి విడుదల
- భగీరథ నీళ్లు రాక విలవిల లాడుతున్న ప్రజలు
- నీటి విడుదలలో ఘోరంగా విఫలమైన భగీరథ అధికారులు
- కలెక్టర్ స్పందించాలంటున్న గ్రామస్తులు





**పెనుబల్లి మే 7 (జనంసాక్షి)**
పెనుబల్లి మండల పరిధిలోని గ్రామాలలో దారుణంగా నీటి కోతను విధిస్తున్న భగీరథ అధికారులు. గ్రామాలలో భగీరథ నీళ్లు రాక నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో గ్రామస్తులు తాగునీటికి విలవి లలాడిపోతున్నారు. వేసవిలో గ్రామాలలో తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు, క్షేత్రస్థాయిలో అధికారులుసరిగ్గా పనిచేయక పోవడం వలన గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందటం లేదని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

మిగతా 2లో

# డివిజన్ అభివృద్ధిపై మంత్రి తుమ్మల, యుగంధర్ ప్రత్యేక దృష్టి

నగరంలోని ప్రతి డివిజన్ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్‌లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. యువ నాయకుడు తుమ్మల యుగంధర్, మేయర్, కమిషనర్, మున్సిపల్ అధికారుల సహకారంతో డివిజన్ అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన పనులు చేపట్టాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో కూడా డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "నీళ్లు లీకులకు.. ప్రజలు ఇబ్బందులకు!

గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కడ ఉన్నా సంబంధిత అధికారులుకనబడుటలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో ఇచ్చే నీళ్లు కంటే లీకుల ద్వారా వృధాగా పోయే నీళ్లే ఎక్కువని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భగీరథ పథకంలో పైపులైన్ లీకులు వేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. నీటి సమస్యపై, పైపులైన్ల లీకులపై, వార్తాపత్రికలో వివిధ కథనాలు వచ్చినా మిషన్ భగీరథ అధికారులు మాత్రం ఏ కోశానా స్పందించరనేది బహిరంగ రహస్యం. అధికారులే ఇలా ఉంటే వారి కింద పని చేసే వర్కర్లు కనీసనీ గ్రామాల్లో సమాచారం కూడా ఇవ్వకుండా ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వాలు తిప్పుకొని కింద గ్రామాలకు నీళ్లు రాకుండా చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది అధికారులు మాత్రం తమ మండలానికి మిషన్ భగీరథ నీళ్లు వస్తే చాలులే పక్క మండల గురించి మనకెందుకులే అని వదిలేస్తున్నారని గ్రామస్తులు కొంతమంది ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ప్రతిరోజు నీళ్ల విడుదలపై గ్రామపంచాయతీ కార్యదర్శి దగ్గర భగీరథ సిబ్బందిసమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ సమాచాన్ని పట్టి మిషన్ భగీరథ అధికారులు ఎంతవరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ×కొత్తగా వచ్చిన కలెక్టర్ మిషన్ భగీరథ నీళ్ల విడుదలపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై స్పందించాలి గ్రామస్తులు×దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్న సంబంధిత మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంపై కొత్తగా వచ్చిన కలెక్టర్ సీరియస్ గా తీసుకొని ప్రక్షాళన చేసి మే నెలలో గ్రామాలకు సక్రమంగా నీటి విడుదల చేయాలని గ్రామస్తులు కలెక్టర్ ని వేడుకుంటున్నారు.



## వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు, పీఎం కుసుం పథకాలపై అవగాహన

**కల్లూరు మే 07(జనంసాక్షి)**

99 రోజులప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రైతు వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు పీఎం కుసుం, పీఎం సూర్య ఘర్ వ్యవసాయం యాంత్రికరణ తదితర అంశాలపై కల్లూరు లోని రైతు వేదిక నందు జరిగిన సమావేశంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, విద్యుత్ శాఖ ఏడి రామారావు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎం రూప రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించటం వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అలాగే సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవటం కోసం ప్రభుత్వం 85% పెట్టుబడిని అందించడం లాంటి అవకాశాలు ఉపయోగించుకొని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి సూచించారు. ముఖ్యంగా పీఎం కుసుం ప్రాజెక్ట్ ద్వారా పెట్టుబడి అవకాశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీచైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి మున్సిపాలిటీ చైర్మన్ ధారవత్ మోహన్ , వ్యవసాయ అధికారి రూప , విద్యుత్ శాఖ ఏడి ఈ రామారావు, కల్లూరు విద్యుత్ శాఖ అధికారి మహేంద్ర బాబు, విద్యుత్ సిబ్బంది, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్

**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని గూడూరు గ్రామంలో బండ్రాళ్ల పద్మ ఇందిరమ్మ గృహాన్ని గురువారం గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, వార్డు సభ్యులు, తూర్పు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు, పాలకూరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుశంగల దశరథ, ఈసారపు అచ్చయ్య గౌడ్, వనం వెంకటేష్ గౌడ్, దొనకొండ శ్రీనివాస్, ఈసారపు కృష్ణ గౌడ్,గోలన కొండ మహేష్, బోయ పల్లి జైపాల్ రెడ్డి, ఈసారపు రవి గౌడ్, పలుసం అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్షా సమావేశం

**కల్లూరు మే 07(జనంసాక్షి)**

కల్లూరు లోని సబ్ కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఎంపీడీవోలు, హౌసింగ్ ఏ ఈ లతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన ఇండ్లు, పూర్తయిన ఇండ్లు, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇండ్ల వివరాలను అధికారులతో సమీక్షించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి దశలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## దామోదరం సంజీవయ్య జీవితం స్ఫూర్తిదాయకం

**సూర్యాపేట (జనంసాక్షి):**

నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అందరికి ఆదర్శప్రాయులని జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరెణి శ్రీనివాస్, పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ అన్నారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఅత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సంజీవయ్య విప్లవాత్మక పథకాలతో చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధక శాఖను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, కోడి శిరీష శివ, షేక్ జహీర్, కుంభం రాజేందర్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయి, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, మాజీ కౌన్సిలర్ గాజుల రాంబాయమ్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, మన్సూర్ ఆర్ట్స్, జమండ్ల సత్యనారాయణ, మద్దెబోయిన శ్రీనివాస్, జావేద్, నీడ్స్ సాజిద్, మిద్దె రమేష్, వాజిద్ మియా, పిడమర్తి ఉపేందర్, యలగబోయిన మధు యాదవ్, మీర్ సికందర్,కోడి నాగరాజు, అజయ్, అయ్యన్న, బక్కవంతుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమం

**బూర్గంపహాడ్ మే 07 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ప్రజల పాలన – 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రైతు వరం కార్యక్రమం బూర్గంపహాడ్ మండల కేంద్రం రైతు వేదికలో బూర్గంపహాడ్, భద్రాచలం మండలాల రైతులకు విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ మాట్లాడుతూ రూఫ్ టాప్ సూర్య ఘర్, పి ఏం కుసుమ్, గృహ జ్యోతి వంటి సోలార్ పథకాలు, భద్రతా చర్యలు మరియు వ్యవసాయ కనెక్షన్ల అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. భద్రత ప్రమాణాలపై పూర్తి అవగాహన అందరూ కలిగి ఉండాలన్నారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ ప్రమాదం జరుగుతున్నట్లు గమనించినా వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912కు వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లు, స్థానిక సర్పంచ్‌లు, ఆదర్శ రైతులు, వ్యవసాయ రైతులు, వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, ఏడిఈ, ఓ పి ఎన్, భద్రాచలం ఏఈ, సారపాక ఎఇ వారి సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వాహనాలకు అన్ని పత్రాలు సరిగా ఉండాలి

**కనగల్, మే 7 (జనంసాక్షి)**

అన్ని రకాల వాహనాలకు పత్రాలు సరిగా ఉండాలని లేనిపక్షంలో వాటిని సీజ్ చేయడం జరుగుతుందని కనగల్ ఎస్సై కే రాజు రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నౌకబంది. కార్యక్రమంలో భాగంగా గురువారం ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని వాహనాలను స్టేషన్కు తరలించారు. అనంతరం వాహనములు నడిపే వ్యక్తులకు ఎస్సై రాజీవ్ రెడ్డి ప్రతి వ్యక్తికి హెల్మెట్ తోపాటు అన్ని పత్రాలు తప్పనిసరి వారికి సూచించారు.





## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జీ వాకిటి రామకృష్ణ రెడ్డి

**యాదగిరిగుట్ట మే 7 (జనంసాక్షి)**
యాదగిరిగుట్టలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ హైకోర్టు జడ్జీ వాకిటి రామకృష్ణ రెడ్డి. ఆయన కు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు ఆలయ అర్చకులు. దర్శనానంతర వేద మండపంలో వేదాశీర్వచన చేశారు వేదపండితులు. స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు ఆలయ ఈఓ భవాని శంకర్.

## స్వామి వారి సేవలో ఉత్తరప్రదేశ్ మంత్రి ధర్మవీర్ ప్రజాపతి..

**యాదగిరిగుట్ట మే 7 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధ మైన పవిత్ర పుణ్యక్షేత్రం అని అన్నారు ఉత్తరప్రదేశ్ సివిల్ డిపెన్స్, హోమ్ గార్డ్స్ శాఖ మంత్రి ధర్మవీర్ ప్రజాపతి. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న ఆయనకు అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి. దర్శనానంతర వేద మండపంలో వేదాశీర్వచన చేశారు. ఆలయ ఈఓ భవాని శంకర్ వారికీ స్వామి వారి చిత్ర పటం, లడ్డు ప్రసాదం అందజేశారు.



## మర్రిగూడలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూ

**○12 యూనిట్లకు రుణాల కేటాయింపు**
**○ఎలక్ట్రిక్ వాహనాలు, పాడి గేదెలు, సోలార్ పంపుసెట్‌కు ప్రాధాన్యం**

**మర్రిగూడ, మే 7 (జనంసాక్షి)**
మర్రిగూడ మండల లో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 83 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి రోజు 66 మంది హాజరై తమ ధ్రువపత్రాలను సమర్పించినట్లు ఎంపీడీఓ మునయ్య తెలిపారు.
12 యూనిట్లకు -28.20 లక్షల రుణాలు మంజూరుమండలానికి మంజూరైన యూనిట్లను అధికారులు వెల్లడించారు. ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలు: ఒక్కో యూనిట్ -1.00 లక్ష చొప్పున 5 యూనిట్లు - మొత్తం -5.00 లక్షలు
**మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలు:**
ఒక్కో యూనిట్ -3.00 లక్షలు చొప్పున 3 యూనిట్లు - మొత్తం -9.00 లక్షలు
**పాడి గేదెలు:**
ఒక్కో యూనిట్ ?2.40 లక్షలు చొప్పున 3 యూనిట్లు - మొత్తం ?7.20 లక్షలు
**సోలార్ యూనివర్సల్ పంపు సెట్:**
1 యూనిట్ - -7.00 లక్షలు
మొత్తంగా 12 యూనిట్లకు -28.20 లక్షల రుణాలను మంజూరు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మిగిలిన అభ్యర్థులకు శుక్రవారం కూడా ఇంటర్వ్యూలు కొనసాగుతాయని ఎంపీడీఓ తెలిపారు. ఇంటర్వ్యూల అనంతరం సంబంధిత బ్యాంకు మేనేజర్ నుంచి దరఖాస్తుదారులకు



బకాయిలు లేవని నిర్ధారణ పత్రం తీసుకుంటామని చెప్పారు. అనంతరం అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించి తదుపరి చర్యల కోసం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ప్రతిపాదనలు పంప నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రవికుమార్, బ్యాంక్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఎండి లతీఫ్ ను అభినందించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 7 (జనంసాక్షి):**
కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. వేసవికాలంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేసి కార్మికులు, ప్రజల దాహార్తిని తీర్చడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. సహృదయంతో గురువారం చలివేంద్రానికి పెరుగు పంపిణీ చేసిన భారత్ బైక్ బజార్ యజమాని ఎండి లతీఫ్ ను సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. కెఎంపి హెల్పింగ్ హాండ్స్ మునుముందు మరెన్నో సామాజిక సేవలందించాలని అన్నారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీకి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి తోడుగా ఉంటానన్నారు. వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడమే గొప్ప విషయం అని అలాంటిది దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, సురేందర్ రెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పి సైదులు, మాధవ్, శ్రీను నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## సాగులో సోలార్ వెలుగులు కన్నేకల్‌లో రైతు వారోత్సవాలు

**విద్యుత్ ఆదాపై రైతులకు అవగాహన**
**తహశీల్దార్, ఎంపీడీవో విద్యుత్ శాఖ అధికారులు**

**మాడుగులపల్లి, మే 07( జనంసాక్షి):**
మండల పరిధిలోని కన్నేకల్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం, భద్రత మరియు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రాముఖ్యతపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మణిదీప్ మాట్లాడుతూ సాంప్రదాయ విద్యుత్తుపై భారం తగ్గించేందుకు రైతులు సోలార్ (సౌర శక్తి) వైపు మొగ్గు చూపాలని కోరారు. సోలార్ పంపుసెట్ల ఏర్పాటు వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడమే కాకుండా, పగటి పూట నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉంటుందని వివరించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సాంకేతిక అంశాలను రైతులకు వివరించారు తహశీల్దార్ సామల సరోజ పావని, ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికే ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి శివరాం సాగులో ఆధునిక పద్ధతులపై సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సుంద్రాల నాగరాజు, జూలకంటి నాగిరెడ్డి, కొత్త దశరథ, బూర సరిత రమేష్, బెల్లి జానయ్య, వీరబోయిన నాగరాజు, జానయ్యలతో పాటు విద్యుత్ శాఖ లైన్‌మెన్లు, మండల అధికారులు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చినట్లు ఉంది కాంగ్రెస్ పాలన

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నల్లగొండ ప్రతినిధి,మే 07,(జనంసాక్షి):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే లింగయ్య తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటిఆర్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌లో చెప్పిన హామీలను వరంగల్ సభలో వీడియో రూపంలో ప్రజలకు చూపించామని తెలిపారు.రైతుల సమస్యలపై స్పందించకుండా రాజకీయ ఆరోపణలతో కాలక్షేపం చేస్తున్నారని లింగయ్య మండిపడ్డారు. రైతులు కల్లాల వద్ద ఎండలో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ట్రక్ షీట్లలో సరిగా వివరాలు నమోదు చేయకుండా కొర్రీలు పెడుతూ రైతులను దోచుకుంటు న్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి వాటాలు వేసుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలపై కూడా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. భూ దందాలు, మట్టి మాఫియా, ఇసుక మాఫియా లతో కుమ్మక్కై అక్రమ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చినట్టుగా మీ పాలన ఉంది అంటూ ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు ఖఖీ, హరీష్ రావు మాట్లాడితే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కూడా సంకెళ్లు వేయడం కాం గ్రెస్ ప్రభుత్వ వైఖరిని చూపిస్తోందన్నారు. కేసీఆర్ బయటకు వస్తారనే భయంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వంలో జిల్లాకో కలెక్టర్ కార్యాలయం, ఆలయాల అభివృద్ధి వంటి పనులు జరిగాయని, ప్రస్తుతం నకిరేకల్‌లో మట్టి దందా జోరుగా కొనసాగుతోందని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేసిన ఎస్ డి ఎఫ్ నిధులతో పనులు చేస్తున్నారు అని కొత్తగా చేసింది ఏమీ లేదని వేముల వీరేశంపై లింగయ్య ఫైర్ అయ్యారు.

## చింతగూడెం సర్పంచ్ గంగల కృష్ణ సోదరుడి వివాహం హాజరైన ప్రముఖులు

**గుర్రంపోడే మే 07 (జనంసాక్షి):**
చింతగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గంగల కృష్ణ తమ్ముడు శివ వివాహం ఉమతో ఘనంగా జరిగింది. చిలకమర్రి గేట్ సమీపంలోని ప్రేమ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలో దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య యాదవ్, మాజీ ఎంపీపీ చల్లమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి, పిట్టలగూడెం సర్పంచ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్న, కాల్వపల్లి సర్పంచ్ పంగ కళమ్మ యాదయ్య, తుమ్మలపల్లి సర్పంచ్ ఆకిటి మహేష్, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందికట్ల వెంకటేష్ మరియు 'మన తెలంగాణ' రిపోర్టర్ బైరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు గంగల కృష్ణ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం కరోనా కంటే ప్రమాదకరమైంది

- రైతుల బాధ గాలికి వదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు
- మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలలో శూన్యం
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు



**కోదాడ,(జనంసాక్షి):**
కాంగ్రెస్ పాలన కరోనా కంటే ప్రమాదకరమైందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగాహరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ నాయకత్వం పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. పైగా కేసీఆర్ మైనారిటీ లకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ఆపేశాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు.. బాత్ కరోడో మే.. కామ్ పకోడో మే అన్నట్లుగా ఉంది. మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం శూన్యం.ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు రావడం లేదు. ఎస్సీ-ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదు.కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింది. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతంలోని పొలాలు పారాయి. గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ఎస్సారెస్పీ ఫేజ్-2 పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాం. ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నాడు. కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైంది.అసలైన నాయకుడు ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలి.పసలేని ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని జనం ఎదురుచూస్తున్నారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారు. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. హమాలీలు దొరక్క వడ్ల కొనుగోళ్లు ఆగుతున్నాయంటే.. ఏకంగా బీహార్ నుంచి ప్రత్యేక రైళ్లలో కూలీలను తీసుకొచ్చి వడ్ల లోడ్లు దించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని గొప్పలు చెప్పి.. ఇప్పటి వరకు కేవలం 17 లక్షల టన్నుల వడ్లను మాత్రమే కాంగ్రెస్ కొన్నది.కరోనా మనుషుల ప్రాణాలు తీస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోంది. ప్రతిక్షణం రైతులను ఏడిపిస్తోంది. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే. ఎరువు బస్తాల కష్టాలు, కరెంటు కష్టాలు, నీళ్ల కష్టాలు.. ఆఖరికి పండిన వడ్లు అమ్ముకోవాలన్నా కష్టాలు తప్పడం లేదు. యూరియా అమ్ముకోవడం చేతకాని ప్రభుత్వం., మొన్నటి దాకా ఆన్లైన్ యాప్ లు పెట్టింది, ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాల పైనే బ్యాన్ పెట్టి రైతులను గోస పెడుతోంది. అస్తమానం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి.. ఒక్కసారైనా ఏసీ రూములు వదిలి వడ్ల కల్లాల దగ్గరికి వచ్చి రైతుల కష్టాలు వినాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐకేపీ కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి.అమాయకుడైన బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్ ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పొట్టనబెట్టుకుంది.రేపు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఆ లెక్కలన్నీ ముంగటేస్తాం, ప్రతి ఒక్కరి తాటతీస్తాం అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### హైడ్రా ను రాష్ట్ర వ్యాప్త విస్తరణకు ప్రభుత్వం సానుకూలం కమిషనర్ రంగనాథ్

అందులో చెరువులు, పార్కులు మరియు ప్రభుత్వ భూములు ఉన్నాయని అన్నారు. భూములు స్వాదీనం చేసుకోవడం లో ప్రభుత్వ, కోర్టు నిబంధనల మేరకే పనిచేస్తామని కాంగ్రెస్, ఎం ఐ ఎం, ప్రతిపక్షాలకి సంబందించిన అక్రమ కట్టడాలని కూల్చివేసి చర్యలు తీసుకున్నామని అన్నారు.హైదరాబాద్ నగరంలో ఇప్పటికి 25 చెరువులను స్వాదీనం చేసుకున్నామని, మరో 100 చెరువులను స్వాధీనం చేసుకునేదుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

## స్వీయ గణనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బిఎల్వోలకు అవగాహన తహసిల్దార్ పి శ్రీనివాసరావు

**నూతనకల్ మే7(జనంసాక్షి)**
ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూతు స్థాయి అధికారులు బిఎల్ఓలకు తాసిల్దార్ పి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు గురు వారం తహసిల్దార్ కార్యాలయంలో బూతు స్థాయి అధికారుల సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలోని ఓటర్లను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సందర్భంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని తెలిపారు వచ్చిన క్లెయిమ్స్ ఫారం - 6,7,8 లను వెంటనే సమయాను గుణంగా పూర్తి చెయ్యాలని తెలియజేశారు జనాభా గణన 2027 సందర్భంగా స్వయంగా బూతు స్థాయి అధికారులు అందరితో కూడా స్వీయ గణన పూర్తి చేయించారు మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులందరితో కూడా ఇట్టి స్వయం గణన పూర్తి చేయించారు ఇట్టి స్వీయ గణనపై ఇంకా ఎక్కువగా ప్రచారం చేసి అందరూ కూడా తమ కుటుంబం వివరాలను పూర్తి చేయుటకు పత్రికా ముఖముగా కోరడమైనది http://se.census.gov.in పైన ఉన్న లింకు ద్వారా స్వీయ గణన చేయవచ్చును ఆఖరి తేదీ 10.5.2026 కావున అందరూ ఈ అవకాశంను వినియోగించుకొనగలరని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఆర్ఐ హసన్ హాలీ జిపిఓ లు బిఎల్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






## డిండి ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల.!

### చివరి తేదీ జూన్ 08

**దేవరకొండ,మే 07(జనంసాక్షి)**
ప్రభుత్వ ఐటిఐ డిండి (గుండ్లపల్లి) 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐటీఐ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని దరఖాస్తులు జూన్ 08, 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చు అని కళాశాల ప్రిన్సిపల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తెలంగాణ ఐటిఐ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం డిండి ఏటీసీలో కోప డ్రాఫ్ట్స్ మెన్ సివిల్స్, ఎలక్ట్రిషన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ ఇంగ్లీష్, వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులు అనగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎంసి, మెసినింగ్ టెక్నిసియన్, మరియు మెకానిక్,ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ చేసుకోవాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్సి మేమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈ-మెయిల్ ఐ.డి., ఫోన్ నెంబర్, మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

**ముఖ్య గమనిక:**
ఆన్ లైన్ అప్లై చేసే ముందు ఎస్ఎస్సి మేమో (పేరు మరియు పుట్టిన తేది) ప్రకారం ఆధార్ కార్డ్ ఉండాలి మరియు ఆన్ లైన్ అప్లికేషన్ చేయడానికి 100/- రూపాయలు ఆన్ లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

### గీత కార్మికుడు చంద్రయ్య గౌడ్ కు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరామర్శ

**జనంసాక్షి /ఆలేరు మే 7**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బింగి చంద్రయ్య గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారి పడి తీవ్ర గాయాలు కాగా ఆలేరు లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అందించి, అక్కడినుంచి హైదరాబాద్ కు తరలించగా నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు బింగి చంద్రయ్య గౌడ్ ను భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయవంతం చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి,కరస్పాండెంట్ మే 7 (జనంసాక్షి):**
స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయ వంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో “స్నేహ ? సమ్మర్ హాలిడేస్ క్యాంప్” కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యరమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికల భద్రత, పోషణ, సాధికారత మరియు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో చేపడుతున్న “స్నేహ” కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత. అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టి మంచి నడవకను పిల్లలకు అలవర్చాలని, తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే పిల్లలు కూడా అదే క్రమశిక్షణతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా విద్యశాఖ అధికారి సత్యనారాయణ, యువజన క్రీడలు అధికారి ధనాంజనేయులు, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు అన్ని మండలాల ఏపీఎంలు, అంగన్వాడీ టీచర్లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శం

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేసిన మాజీ స్పీకర్ మధుసూదన చారి,మాజీ ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ, మే 7(జనంసాక్షి): మండలంలోని మొగిలిపాక గ్రామంలో మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువకులు, శివాజీ అభిమానులు, వివిధ గ్రామాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.మహారాష్ట్రలో సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజీ స్వశక్తితో ఒక రాజ్యాన్ని స్థాపించి, దేశంలోనే బహుజనుల చీకటి బతుకులలో దారి దివిటి అయ్యాడని, స్వరాజంలో రైతులు, స్త్రీలు, గిరిజనలు, సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి బహుజన నిర్మాణం ఎలా ఉండాలో శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శమని వారు అన్నారు అంతేకాకుండా చత్రపతి శివాజీ చేసిన వీరోచిత పోరాటాలను కొనియాడారు అదే విధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి ,జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పడమటి మమతా నరేందర్ రెడ్డి ,ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ సర్పంచ్ జెడిగే బుచ్చయ్య, ఉప సర్పంచ్ ఎస్.కె సయ్యద్, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్ ,మండల గ్రామ నాయకులు, గ్రామ యువకులు, చత్రపతి శివాజీ అభిమానులు ,గ్రామ ప్రజలు , వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.



### త్రివేణి స్టేట్ టాపర్స్ ని అభినందించిన ఎంపీ

ఖమ్మం, (జనంసాక్షి) : ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 595, 586, 586, 585, 581, 581, 580 వంటి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల స్థానిక ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి త్రివేణి విద్యార్థులని అభినందించారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో కూడా అత్యుత్తమంగా రాణిం చాలని ఆకాంక్షించారు. విద్యార్థులని ఎంపీ అభినందించడం పట్ల త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడు తూ మా పాఠశాల నుండి 580 కి పైగా 9 మంది,570 కి పైగా 18 మంది,560 కి పైగా 37మంది 550 కి పైగా 52 మంది, 500 కి పైగా 159 మంది విద్యార్థులు ఉన్నారని ఎంపీ గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### కార్పొరేట్ కళాశాలల కొరకు జిల్లాలోని జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల స్వీకరణ

యాదాద్రి, కరస్పాండెంట్ మే 7 (జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లాలో కార్పొరేట్ కళాశాలల కొరకు జిల్లాలోని జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం ద్వారా తెలియజేయడం జరిగింది. ప్రైవేటు జూనియర్ కళాశాలలను 2026-27 విద్యా సంవత్సరమునకు గాను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్షియల్ వసతి కలిగి ఉండి, విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు, కాంపిటేటివ్ పరీక్షల్లో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత శాతాన్ని కలిగి ఉన్న కళాశాలలు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఆసక్తి గల కళాశాలలు నేటి వరకు ఐదు సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కళాశాల యొక్క ఈ పాస్ యూసర్ ఐ.డి, పాస్ వర్డ్ లతో లాగిన్ అయి తమ కళాశాలలను నూతన రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్స్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈనెల 11 లోపు ఈ పాస్ వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.in నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనంతరం హార్డ్ కాపీని సంబంధిత ధ్రువపత్రలతో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్, యస్. 17, కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి యందు సమర్పించాలని తెలియజేయడం జరిగింది.

### జనం సాక్షి ఎఫెక్ట్ మాచనపల్లిలో

# కదిలిన విద్యుత్ యంత్రాంగం

#### మరమ్మతుల కోసం తరలిన కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు



#### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

మాడుగులపల్లి, మే 07(జనంసాక్షి): మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై జనం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనం అధికారుల మొద్దునిద్ర వదిలించింది గ్రామంలో నిరుప యోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జనం సాక్షి లో వచ్చిన వార్తకు విద్యుత్ శాఖ అధి కారులు తక్షణమే స్పందించారు ఉన్నతాధి కారుల ఆదేశాలతో క్షేత్రస్థాయికి చేరుకున్న విద్యుత్ సిబ్బంది, గ్రామంలో కాలిపోయి మూలనపడి ఉన్నట్రాన్స్‌ఫార్మర్లనుయుద్ధప్రాతిపాదికన వాహనాల్లో మం మ్మతుల కోసం తరలించారు నెలల తరబడి మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు, పత్రికా వార్తతో ఒక్కసారిగా కదలడం గమనార్హం కేవలం పాత వాటిని తరలించడమే కాకుండా, గ్రామ అవసరాలకు తగ్గట్టుగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని అధికారులు ఈ సం దర్భంగా హామీ ఇచ్చారు పత్రికా వార్తతో తమ సమస్యకు పరిష్కారం లభించడం పట్ల మాచనపల్లి గ్రామ రైతులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు తమ గోడును వినిపించి, అధికారుల్లో చలనం తెచ్చిన జనం సాక్షి యాజమాన్యానికి, ప్రతినిధికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### తాటి చెట్టు కూలి రైతు మృతి



అడ్డగూడూరు/మే 07 (జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో తీవ్ర విషాద ఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన చుక్క బిక్షS/O లింగయ్య వయసు 42 సంవత్సరాలు అతను తన వ్యవసాయ భూమి లో ఉన్న తాటి చెట్టు ను కొడుతుండగా అదే చెట్టు ఒక్కసారిగా అతనిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు స్థానికులు వెంటనే అతన్ని108 అంబులెన్స్ సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఓ కూతురు ఉన్నారని తెలిపారు. ఈ విషయం పై అడ్డగూడూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని తెలిపారు.

### సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే జనసమితి లక్ష్యం



సూర్యాపేట (జనంసాక్షి): ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి కోసం సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే తెలంగాణ జన సమితి లక్ష్యమని తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు కుంచం చంద్రకాంత్, ధరావత్ వీరేశనాయక్, కార్యదర్శి సుధాకర్ గౌడ్ అన్నారు.మే 12న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ లీగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు చౌరస్తాలో పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ప్లీనరీలో నిర్దిష్టమైన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలికూరి గోపి,జవ్వాది సతీష్,మంగునాయక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనేకల్‌లో మట్టి మాఫియా పడగ నీడ

## ఖనిజ సంపద కొల్లగొడుతూ.. జనం ప్రాణాలతో చెలగాటం!

- కనేకల్ మట్టి మాఫియా దౌర్జన్యం సర్కారు సొమ్ముకు కన్నం, జనం ప్రాణాలకు సంకెళ్లు ○ మాడుగులపల్లి మండలంలో బరితెగించిన అక్రమార్కులు ○ అనుమతులు లేవు అదుపు చేసే నాథుడే లేడు
- టిప్పర్ల వేగం దుమ్ము మేఘం కనేకల్ ప్రజల ప్రాణం సంకటంలో
- ప్రశ్నిస్తే చంపేస్తాం అని బెదిరింపులు అధికారుల మౌనం వెనుక మతలబేంటి?





మాడుగులపల్లి, మే 07 (జనంసాక్షి): అధికార గర్వం కాసుల కక్కుర్తి వెరసి మాడుగులపల్లి మండలం కనేకల్ రెవెన్యూ పరిధిలో మట్టి మాఫియా పడగ విప్పింది ప్రభుత్వ నిబంధనలను బూట్ల కింద తొక్కి, ఖనిజ సంపదను యథేచ్ఛగాదోచుకుంటున్నారువందల సంఖ్యలో టిప్పర్లు గ్రామాన్ని చుట్టుముట్టి, కనేకల్ ప్రజలను దుమ్ము మేటల్లో ముంచెత్తుతున్నాయి మట్టి అక్రమ రవాణాను ప్రశ్నించిన సామాన్యులపై నిర్వాహకులు రౌడీల్లా విరుచుకు పడుతున్నారు. శ్మశాన నిశ్శబ్దంలో అధికారులు కళ్లముందే కొండలు కరిగిపోతున్నా, రోడ్లు ధ్వంసమవుతున్నా రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు మాత్రం మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు అక్రమార్కుల నుంచి అందుతున్న భారీ నజరానాల వల్లే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కనీసం వేగ నియంత్రణ గానీ, దుమ్ము నివారణకు చర్యలు గానీ తీసుకోకపోవడం గమనార్హం గ్రామంపై దుమ్ము దండయాత్రటిప్పర్ల రాకపోకలతో కనేకల్ గ్రామం ఒక డస్ట్ బిన్‌ను తలపిస్తోంది గాలిలో కలిసిన మట్టి ధూళి వల్ల వృద్ధులు, చిన్నారులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు ఇళ్లలోని వస్తువులు, చివరకు వండుకున్న అన్నం కూడా మట్టిమయం అవుతోందని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది తొక్కుకుంటూ వెళ్తామంటూ బూతు పురాణం మేము లక్షలు ఖర్చు పెట్టి దందా చేస్తున్నాం మాకు అడ్డొస్తే టిప్పర్ల కింద వేసి తొక్కుతాం అంటూ నిర్వాహకులు, డ్రైవర్లు స్థానికులను బహిరంగంగానే బెదిరిస్తున్నారు నిలదీసిన వారిపై దౌర్జన్యానికి దిగుతూ, బూతు పురాణంతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు గ్రామంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.ఈ అక్రమ మట్టి దందాను తక్షణమే అరికట్టాలని, బాధ్యులైన నిర్వాహకులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని కనేకల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఉన్నతాధికారులు స్పందించి ఈ మట్టి రాబందుల ఆట కట్టించకుంటే, కలెక్టరేట్ ముట్టడికి సైతం వెనకాడబోమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తరుగు పేరిట కోతలు



- మిల్లర్లతో కుమ్మక్కై రైతుల ధాన్యంపై కమిషన్లు దండుకుంటున్నారు
- ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, మే 7 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తరుగు పేరిట భారీగా కోతలు విధిస్తున్నారని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెండ్లిపాకల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారని ఆయన తెలిపారు. మూలుగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతుల పరిస్తితి ఉందన్నారు. రైతులు అప్పులు తెచ్చి పంటలు పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారని మిల్లర్లు మూడు కేజీలు కట్ చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు. రైతుల సమస్యలు పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మాటలకే పరిమితం అయ్యారని విమర్శించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతుల సమస్యలు పరిష్కారం చేయాలి ఆయన కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు మిలర్ల వద్ద నుండి కమిషన్లు తీసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏడు గ్యారంటీలు, 420 హామిలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టివిఎన్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ రూప్లా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు దస్రు నాయక్, సర్పంచులు కావటి వెంకటేష్, రామావత్ తులసిరామ్ నాయక్, గుండెబోయిన లింగం యాదవ్, శంకర్ నాయక్, రావుల వెంకటయ్య, హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలు గ్రామానికి రక్షణ కవచం

హాలియా మే 7జనంసాక్షి :
సీసీ కెమెరాలు గ్రామ రక్షణ కవచమని హాలియా శ్రీ సాయి ప్రశాంత్ అన్నారు గురువారం నాడు అనుముల మండల పరిధిలోని మార్పులు గ్రామంలో.గ్రామ భద్రతా దిశగా ముందడుగు వేసిన మారేపల్లి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, చోరీలు, ఆస్తి నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి స్వయంగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు భద్రతా చర్యలపై అవగాహన సభ నిర్వహించారు. ఇళ్లకు తాళాలు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయడం, రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండడం వంటి సూచనలు ప్రజలకు వివరించారు. సీసీ కెమెరాల ద్వారా గ్రామంలోని చోరీలు, ఇతర నేరాలను పూర్తిగా నివారించవచ్చని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మే 10న హైదరాబాద్ లో జరిగే మోది బహిరంగ సభను జయప్రదం చేయాలి



**జిల్లా ప్రతినిధి, ఆలేరు మే 7 (జనంసాక్షి)**
ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్లో మోది బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.
గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామము లో ఆలేరు మండల బీజేపీ అధ్యక్షులు పూజారి కుమార స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించబడనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ విజయవంతం కోసం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంగా చూడటానికి కారణం నరేంద్ర మోదీ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు, పారదర్శక పాలన, దేశభక్తి” అని పేర్కొన్నారు. బీజేపీ మరింత బలపడాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోదీ బహిరంగ సభ దేశ భవిష్యత్తుకు మార్గదర్శక సభ అవుతుందని, ఆలేరు మండలం నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, కార్యదర్శి బైరి మహేంద్రగౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను
# విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఈ నెల10న పీఎం నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా బహిరంగ సభకు జన సమీకరణపై చర్చించేందుకు గురువారం సూర్యాపేట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అభివృద్ధి పనులను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి.అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, జిల్లా నాయకులు పోలగాని ధనంజయ గౌడ్, నిమ్మల లవన్, మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకళ పురస్కారం అందుకున్న వాకిటి రామ్ రెడ్డి



**వలిగొండ, మే 7 (జనంసాక్షి)**
మండలంలోని పులిగిల్ల గ్రామనికి చెందిన చేయూత ఫౌండేషన్ చెర్మన్ ,ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక కళా రూపాల ప్రదర్శనలో భాగంగారవీంద్ర భారతి పాల్కురికి సోమన్న మూల లో కవయిత్రి రమాదేవి కులకర్ణి అధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని ‘కళ కలకాలం ఉండాలని’ తాను రచించిన పాట పాడి వినిపించారు . ఈ కార్యక్రమంలో యువజనాభ్యుదయ పర్యాటక , సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఐఏఎస్ , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా ఏనుగు నరసింహ్మా రెడ్డి , ఐఏఎస్ పాల్గొని, వాకిటి రామ్ రెడ్డిని అభినందిస్తూ శాలువతో సన్మానిస్తూ, సర్టిఫికెట్, నగదు పురస్కారం అందచేశారు .ఈ సందర్భముగా సంచాలకులు నరసింహ్మా రెడ్డి మాట్లడుతూ... వాకిటి రామ్ రెడ్డి అద్భుతమైన పాటలు రచిస్తూ తన గాత్రంతో సభికులను మంత్ర ముగ్దులను చేస్తారని,మునుముందు మరన్ని రచనలు చేయలని కొనియాడరు.ఈ సందర్భముగా వాకిటి రామ్ రెడ్డి మాట్లడుతూ సాహిత్యంతో ఏనుగు నరసింహ్మా రెడ్డి రచించిన తెలంగాణ రుబాయిలు, మట్టిపాట స్పూర్తి నింపాయని వారి కవిత్వం నాకు నిత్య నూతనం అని వారిచేతుల మీదుగా ప్రజాకళ పురస్కారం అందుకోవటంగొప్ప అదృష్టం గా భావిస్తున్నానని కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్,సిబ్బంది,హేమలతరెడ్డి , శాంతారెడ్డి ,వనజ ,సారథి కళాకారులు పల్లె శంకర్ ,సంధ్య, ముప్పైమూడు మంది కవులు కళాకారులు సాహితీప్రియులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిషేధిత జాబితా నుండి పేదల ఇండ్లను తొలగించాలి

- స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించిన మంత్రి పొంగులేటి
- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 7 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిషేధిత జాబితా నుండి మధ్యతరగతి, పేదల ఇండ్లను తొలగించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రెవెన్యూ మరియు గృహనిర్మాణ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన రెవెన్యూ ఢ గృహనిర్మాణ అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ం కింద నిషేధిత జాబితాలో నమోదైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 20 వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ మరియు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, మంజూరైన ఇళ్ల నిర్మాణ వేగవంతం, అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా నీలాద్రీశ్వరుని ఆలయంలో ప్రతిష్ట మహోత్సవనీ కుంభాభిషేకాలు

**పెనుబల్లి, మే 7(జనంసాక్షి):** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని నీలాద్రీశ్వర దేవస్థానంలో కన్నుల పండుగగా ప్రతిష్టా మహోత్సవం కుంభాభిషేకం కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు న్నారు. ఈనెల 5న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 9వ తారీకు తో ముగియనుంది. భవన్నపాలెం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న నీలాద్రిశ్వరుని ఆలయం దాతలు పుర ప్రముఖుల సహకారంతో ఆలయ ప్రాంగణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి రజని కుమారి, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవం కుంభాభిషేకం కార్యక్రమాలు అత్యంత వైభవోపేతం గా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి పాలుపంచుకుంటు న్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణానికి గతంలో ఎమ్మెల్సీ వద్దిరాజు రవిచంద్ర, తో పాటు అనేకమంది దాతలు విస్తృతంగా విరాళాలు అందజేశారు. మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు చింతనిప్పు సత్యనారాయణ, పసుమర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో ఆలయ అభివృద్ధి పూర్తిస్థాయిలో సంతరించు కుంది. గతంలో ఆల యానికి ఏర్పాటుచేసిన ధ్వజస్తంభం కాలక్రమేణా ధ్వంసం కావడంతో తాజాగా రాతి ధ్వజ స్తంభాన్ని కుప్పెనకుంట గ్రామానికి చెందిన పసుమర్తి విశ్వనాథ్ ఆలయానికి వితరణ చేశారు. కుంభాభిషేకం ఏర్పాటుకు ఆలయంలో ప్రత్యేక శిలా విగ్రహాలకు పలువురు దాతలు నిధులు అందజేశారు. కాకతీయుల కాలంలొ ఏర్పడిన ఈ నేలాద్రి ఈశ్వరుని ఆలయానికి కుంభాభిషేకం కార్యక్రమం జరగడం ఇదే ప్రథమం నిత్యం భక్తుల రద్దీతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరగడంతో పెనుబల్లి మండలంతో పాటు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలకు చెందిన భక్తులుపెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటున్నారు.







## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన ముదిగొండ నాయకులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని గురువారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ముదిగొండకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని నాగరాజు, తన కుమార్తెల ఓణీల శుభకార్యానికి విచ్చేయాలని కోరుతూ డిప్యూటీ సీఎంకి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆహ్వానంపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, శుభకార్యానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ వీరబాబు (మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షుడు),చెరుకుపల్లి రాంబాబు (ముదిగొండ మండల ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు),నాయిని వీరనారాయణ (ముదిగొండ మండల నాయకులు),దొంతగాని నాగరాజు (ముదిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు)ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి మరియు పార్టీ బలోపేతంపై పలు అంశాలను నాయకులు చర్చించారు.

## ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

- బాధితుల పక్షాన నిష్పక్షపాతంగా పనిచేయాలి
- ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో కృషి చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ
- నూతన డిప్యూటీ తహాశీల్దార్లకు పోలీసు అంశాలపై వారం రోజుల శిక్షణ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
నూతనంగా నియమితులైన డిప్యూటీ తహాశీల్దార్లకు పోలీసు అంశాలపై శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిప్యూటీ తహాశీల్దార్లు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ కె.నరసింహను కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ కె.నరసింహ డిప్యూటీ తహాశీల్దార్లకు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారం రోజుల పాటు పోలీస్ అంశాలపై, చట్టాలపై, పోలీసులతో కలిసి పని చేయడంపై శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విధుల నిర్వహణపై పట్టు సాధించాలని కోరారు.మానవతా దృక్పథం అలవాటు చేసు కోవాలని, సంఘటనలు ఫిర్యాదులపై వేగంగా స్పం దించాలన్నారు. చట్టాన్ని, నిబంధనలను అమలు చేయడంలో నిష్పక్షపాతంగా ఉంటూ బాధితుల పక్షాన పని చేయాలని కోరారు.తప్పులను మోసాలను ఉపేక్షించకూడదని అన్నారు.ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధి కారాలు తహసీల్దార్లకు ఉంటాయని, వీటిని అమలు చేయడంలో నైపుణ్యం సాధించాలని అన్నారు.సమస్యలు సృష్టించే వ్యక్తులను మరలా నేరాలకు పాల్పడతారనే అనుమానం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయడం, 144 సెక్షన్ అమలు చేయడం లాంటి జ్యుడీషియల్ అధికారాలు ఉంటాయని తెలిపారు.వీటిని పోలీస్ శాఖ సమన్వయంతో అమలు చేయాల్సి ఉంటుందని తెలిపారు.భూ చట్టాలు, భూమి బదలాయింపులు అంశాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. భూతగాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజా జీవనాలకు ఆటంకం కలిగే విషయాల్లో సమన్వయం తో పనిచేయాలని,పోలీసులతో భాగస్వామ్యంగా ఉండాలని సూచించారు.

## పోలీసులపై దాడికి యత్నించిన వ్యక్తిని అరెస్ట్ పోలీసులు

**మణుగూరు, మే 07 (జనంసాక్షి):**
ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యం ఎలాంటి ప్రమాదం జరగకుండా గమ్య స్థానానికి చేరుకోవాలని తనిఖీలు చేయడం మా బాధ్యత అని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు అన్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో తోగ్గుడెం సమ్మక్క సారక్క ఆలయం వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా తోగ్గూడెం నుండి మద్యం తాగి వాహనం నడుపుకుంటూ వస్తున్న వ్యక్తిని డ్రంకె అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా 80 బిఏసి పర్సంటేజ్ రాగ వాహనం నడిపే స్థితిలో లేనందున తిరిగి ఇంటికి పంపించగా అతను ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి నాకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తారా అంటూ వాహనాలు తనిఖీ చేస్తున్న మణుగూరు పోలీస్ వారి విధులను ఆటంకపరుస్తూ కత్తి తో దాడికి ప్రయత్నించారని పోలీసులు వెల్లడించారు.దీంతో సోలేం నాగేశ్వరరావు గురువారం అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## బైకును ఢీ కొట్టిన లారీ.. ఒకరి మృతి

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రంలో గురువారం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మేళ్లచెరువు చెందిన కాలే మస్తాన్ వెల్లటూరు గ్రామానికి చెందిన కారంగుల ఉపేందర్ ద్విచక్ర వాహనంపై వేపల మాధవరం నుండి తమ ఇంటికి వస్తుండగా, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బైకును లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారంగుల ఉపేంద్రకు తీవ్ర గాయాలుకాగా మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మరొక క్షతగాత్రుడైన కాలే మస్తాన్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వేతన ఒప్పందంపై జే సి ఎల్ కి ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఫిర్యాదు

**బూర్గంపహాడ్ మే 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పందం పై ఐఎన్టీయూసీ మిత్రపక్షల ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ (జేసిఎల్) కార్యాలయంలో కమిషనర్ కె.రాజేంద్ర ప్రసాద్ కి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఒప్పందం జరిగిన విధానం, ఒప్పంద వివరాలు, పరిశ్రమలో పరిస్థితిని, ఒప్పందాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్న విధానాన్ని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి లు లేబర్ కమిషనర్ కు వివరించారు. మా పరిశ్రమలో కార్మికుల విషయంలో గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి- కార్మికుల హక్కులకు భంగం పై మీ తక్షణ జోక్యం అవసరమని, ప్రస్తుతం మా పరిశ్రమలో యాజమాన్యం, గుర్తింపు సంఘంతో గత 6 నెలల నుండి 14 వ వేతన ఒప్పంద చర్చలు సాగిస్తూ.. 5వ తేదీ న ఒప్పందం



పూర్తయిందని, కానీ ఒప్పందం కార్మికులకు ఏమాత్రం ఆమోద యోగ్యంగా లేదని 94.5% మంది కార్మికులు వ్యతిరేకిస్తున్నారని, 100 మంది పర్మినెంట్ కార్మికులను తగ్గిస్తూ వేతనం ఒప్పందం చేశారని, పరిశ్రమలో సాలీనా ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా కార్మికుల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మారలేదని వాళ్ళు ఇచ్చిన మేనిఫెస్టో కి ఏమాత్రం సంబంధం లేకుండా ఒప్పందం పూర్తి చేశారన్నారు. అదేవిధంగా 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ మరియు కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచారన్నారు. ఉత్పత్తికి, పారిశ్రామిక శాంతికి భంగం కలగకుండా వేతన ఒప్పందం పరిశీలించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతారని ఆశిస్తున్నట్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగబాబు, హరి తదితరులు పాల్గొన్నారు.